29.7.1994 శుక్రవారం, 16 పేజీలు, సంపుటి: 65, సంచిక: 30, విడిప్రతి : రు. 2.00లు

Phone : 27354 - Regd. No. HNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జెంట్స్ రెడిమేడ్స్ సూటింగ్స్ మరియు షర్టింగ్స్
సఫారి ఫ్యాబ్రిక్స్‌లకు విచ్చేయండి
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు. ఫోన్ : 25420

# అల్లుడికో 'కోట్ల' పోగు: కృష్ణాపట్నం

నెల్లూరీయులు ఎంతో కాలంగా ఆశతో ఎదురు చూస్తున్న కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం ఆదిలోనే వివాదాల ఊబిలో చిక్కుకుంది. ప్రైవేటు రంగంలో నెలకొల్పబడే వెయ్యి మెగా వాట్ల విద్యుత్ కేంద్రం టెండర్ల అప్పగింతలో అవకతవకలు జరిగాయని మంత్రి మండలి సమావేశంలో సాక్షాత్తు మంత్రులే ముఖ్యమంత్రి పై ధ్వజమెత్తడంతో ఈ వివాదం రచ్చకెక్కింది. ''కోట్లమార్పు'' టెండర్లు కోర్టుకెక్కితే రద్దయ్యే ప్రమాదం వుందని, ముందు జాగ్రత్తగా



వ్రతం చెడినా ఫలం దక్కేనా?

వీటి స్థానంలో తిరిగి టెండర్లు పిలవాలని కొందరు మంత్రులు చేసిన సూచనను ముఖ్యమంత్రి తిరస్కరించారు. ఇటీవల తెలుగు గంగ టెండర్ల గోల్‌మాల్ పై కనీసం విచారణ కూడా జరపకుండా అప్పటి కప్పుడు స్పందించి టెండర్లను రద్దు చేసిన ముఖ్యమంత్రి ఎందుకనో కృష్ణపట్నం విషయంలో రాజీ పడలేక పోయారు. మంత్రి వర్గంలో నెంబర్ టూగా వున్న కొణిజేటి రోశయ్య కూడా కృష్ణపట్నం టెండర్లు రద్దు చేసి చేతికి బురద అంటకుండా జాగ్రత్త పడమని ముఖ్యమంత్రికి సవినయంగా మనవి చేసుకున్నా ఆయన మాత్రం పట్టిన పట్టు వదల్లేదు. ఈ టెండర్లను ఆమోదించటమే ముఖ్యమంత్రి అభిమతమైతే తన ప్రమేయం లేదని ''నిరసన''ను రికార్డు చేయాలని సంక్షేమ మంత్రి పి. జనార్ధన రెడ్డి చేసిన అభ్యర్థనను ముఖ్యమంత్రి కోపంగా తిరస్కరించారు. మన జిల్లా మంత్రి పసల పెంచలయ్య, పంచాయితీ రాజ్ మంత్రి డి.కె. సమరసింహారెడ్డి కూడా వివాదాత్మక టెండర్లను రద్దు చేసి మిస్టర్ క్లీన్‌గా నిలబడాలని ముఖ్యమంత్రికి బుజ్జగింపుగా చెప్పినా ఫలితం లేకుండా పోయింది. వెయ్యి మెగా వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ కేంద్రాన్ని 500 మెగా వాట్ల వంతున రెండుగా విభజించి ఒకదాన్ని అమెరికాకు చెందిన మెసర్స్ బ్రూక్లిన్ మెరైన్ అండ్ ఆయిల్ ఇన్ కు మరొకదాన్ని జి.వి.కె. ఇండస్ట్రీస్‌కు కేటాయిస్తూ వారం క్రితం తీసుకున్న నిర్ణయాన్ని మంత్రివర్గం చేత ఆమోదింప జేయటంతో ముఖ్యమంత్రి ''విజయు''డయ్యారు.

కాగా అమెరికాకు చెందిన బ్రూక్లిన్ కంపెనీకి మన దేశంలో ప్రతినిధిగా వున్న వ్యక్తి సాక్షాత్తు ముఖ్యమంత్రి అల్లుడు కావటం, జి.వి.కె. ఇండస్ట్రీస్ అధినేతకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మధ్య బంధుత్వం వుండడం యాదృచ్ఛికమే అనుకొన్నా అనుకోవచ్చుకానీ టెండర్ల రచ్చతో ఈ బంధుత్వాలకు ''ఆశ్రిత పక్షపాతం'' జబ్బు సోకింది. ఈ వివాదం ఎటు తిరిగి ఎటు మళ్లుతుందో తెలీదు కానీ కృష్ణపట్నం థర్మల్ కేంద్రానికి, నెల్లూరు జిల్లా ప్రయోజనాలకు అచ్చితంగా గండిపడే ప్రమాదం కనిపిస్తోంది.

కొరవ 10 పేజీలో

## ఈ ప్రశ్నకు బదులేది?

1. రామగుండం థర్మల్ విద్యుదుత్పాదన కేంద్రం 2 x 500 మెగావాట్లుగా వున్న యూనిట్లను కలిపి 500 మెగావాట్ల ఒకే యూనిట్‌గా చేసి బి.పి.ఎల్. సంస్థకు అప్పగించారు. కానీ వెయ్యి మెగా వాట్లుగా ఒకే యూనిట్‌గా వుండాల్సిన కృష్ణపట్నం కేంద్రాన్ని (2 x 500 మె.వా.) రెండు భాగాలుగా ఎందుకు విభజించాల్సి వచ్చింది. టెండర్లు వేసిన అపోలో హాస్పిటల్ గ్రూపు వారికి 3,500 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు సామర్థ్యం, వనరులు వున్నా దాన్ని ఎందుకు విస్మరించారు?

కొరవ 5 పేజీలో

## పి.వి. కావాలనే నాన్చుతున్నారా?

# పిసిసి వినాయకుడి పెళ్లి!

ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహ రావు నాన్చుడు ధోరణి వల్ల వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కి నూకలు చెల్లేట్లు కన్పిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నంగా వుంది. మర్రి తులసీదాస్ సారథ్యంలో పార్టీ ఇప్పటికే గబ్బు పట్టి పోయింది. మర్రి పదవీ కాలం పూర్తయి నెలలు గడుస్తున్నా కొత్త అధ్యక్షుడి ఊసు కూడా లేకుండా పోయింది. పార్టీ అధ్యక్షుణ్ని మారుస్తామనో లేక మార్చేది లేదనో అధిష్టాన వర్గం ఇంత వరకు స్పష్టంగా ప్రకటించ లేదు. మర్రితో గిట్టని ముఖ్యమంత్రి మాత్రం పిసిసి అధ్యక్షుడి మార్పు అనివార్యమని అంటున్నా ఢిల్లీ నుంచి దీనికి తగిన ప్రతిస్పందన కన్పించటం లేదు. మరో



మూడు నెలల్లో ఎలాగూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది కాబట్టి ఆలోగా పిసిసి అధ్యక్షుణ్ని మార్చి అనవసరమైన వివాదాల్లో తలదూర్చడం ఎందుకని ప్రధాన మంత్రి తాత్సారం చేస్తున్నట్లు ఢిల్లీ వర్గాల భోగట్టా. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు ఉన్నట్టా? లేనట్టా? అన్న సంశయం కలుగుతోంది. ముఖ్యమంత్రి వర్గీయులు మర్రిని పిసిసి అధ్యక్షుడిగా గుర్తించడం మానేశారు. మర్రి మాత్రం ఇదేం పట్టించు కోకుండా తన సహజ ధోరణిలో పిసిసి సారథ్యం వెలగ బెడుతున్నారు. ముఖ్యమంత్రికి, పిసిసి అధ్యక్షుడికి మధ్య మునుపటి మాదిరిగానే వైరం తీవ్ర స్థాయిలో వుంది. ఎన్నికల వరకు కూడా మర్రి

కొరవ 10 పేజీలో





ప్రపంచ స్థాయిలో నాణ్యతగల
ప్రియా సిమెంట్ వారి
బంగారు కానుక!
ప్రియా గోల్డ్
OPC 53 గ్రేడ్
మామూలు సిమెంట్ కంటే శక్తివంతమయిన
మెగా సిమెంట్
Priyadarshini Cement Ltd




సిమెంట్ రంగంలో రారాజు

